- క్యాన్సర్ రోగులకు హెల్ప్‌లైన్ 9355520202
- ఓటీపీ మోసాలకు ఐఐటీ మండీ శాస్త్రవేత్తల చెక్
- భర్త బెట్టింగ్ వ్యసనం.. భార్య ఆత్మహత్య
- ప్రధాని మోదీ ఇంటి ముట్టడికి ఆప్ యత్నం
- ఒకే కుటుంబంలో 1200 మంది ఓటర్లు

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

మైక్రోసాఫ్ట్ విండోస్ కొత్త బాస్ పవన్ దావులూరి

ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థికి కీలక పదవి

› 7

బుధవారం WEDNESDAY 27.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4+ 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 292 ‖ వెల (Price) రూ.6.50 | విదియ

బుధవారం, సూర్యోదయం: 6-14, సూర్యాస్తమయం: 6-28. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: విదియ సాయంత్రం 5-06 వరకు. నక్షత్రం: చిత్త సాయంత్రం 4-16 వరకు. వర్జ్యం: రాత్రి 10-24 నుంచి రాత్రి 12-11 వరకు. రాహుకాలం: పగలు 12-21 నుంచి పగలు 1-52 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 11-57 నుంచి పగలు 12-45 వరకు. అమృతకాలం: ఉదయం 9-08 నుంచి ఉదయం 10-55 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

పీఆర్సీ డౌటే!

- ఇప్పట్లో అసాధ్యం.. జూన్ దాటినా సందిగ్ధమే
- ఇంకా పూర్తికాని నివేదిక, అడ్డంకిగా ఎన్నికల కోడ్
- ఏప్రిల్ 2తో ముగియనున్న పీఆర్సీ కమిటీ గడువు
- ప్రభుత్వ పరిశీలనలో గడువు పెంపు ప్రతిపాదన

హైదరాబాద్, మార్చి 26 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల వేతన సవరణ ఇప్పట్లో సాధ్యపడే అవకాశాలు కనిపించడం లేదు. తాజా అంచనాల ప్రకారం.. జూన్ దాటినా వేతన సవరణ సాధ్యంకాదన్న వాదనలు వినిపిస్తున్నాయి. అటు పీఆర్సీ కమిటీ నివేదిక సిద్ధంకాకపోవడం, ఇటు ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారడంతో వేతన సవరణపై నీలినీడలు కమ్ముకున్నాయి. దీంతో రెండో పీఆర్సీపై ఆశలు పెట్టుకున్న ఉద్యోగులకు నిరాశే మిగలనున్నది. ఉద్యోగుల వేతన సవరణ సిఫారసులకు 2023 అక్టోబర్ 2న అప్పటి కేసీఆర్ ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ › 8వ పేజీలో

టెట్ రాసే టీచర్లకు అనుమతి తప్పనిసరి › 8

టెట్ కన్వీనర్, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రాధారెడ్డి.. నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

దొంగలకు గేట్లు తీసుడేంది?

- మాలాంటోళ్లు, కార్యకర్తలు చచ్చిపోతరు › 10
- రేవంత్‌ను నిలదీసిన కాంగ్రెస్ నేత లక్ష్మారెడ్డి
- సర్వేల ఆధారంగా టికెట్టిచ్చామన్న రేవంత్‌రెడ్డి

• పంట ఎండి.. గుండె మండి.. రోడ్డెక్కిన రైతన్న

నీళ్లు లేక పంటలు చేతికందే దశలో ఎండిపోతున్నాయని, వెంటనే చివరి ఆయకట్టుకు సాగు నీళ్లు ఇవ్వాలని మంగళవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని పోచమ్మవాడ, మల్లేపల్లికి చెందిన రైతులు మంథని-గోదావరిఖని ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై వెంకటకృష్ణ ధర్నా స్థలానికి చేరుకొని రైతులను చెదరగొట్టేందుకు ప్రయత్నిస్తుండగా అక్కడే ఉన్న ఓ రైతు లేచి 'సారూ.. నీ కాళ్మొక్క మా రైతుల ధర్నాను విరమింపచేయొద్దు' అని సీఐ కాళ్లు పట్టుకొని వేడుకొంటున్నాడు.

› 5

-మంథని

రుణమాఫీపై తూచ్!

పార్లమెంట్ ఎన్నికల తర్వాత సర్కారు ప్రకటన?

- అనుమానాలు రేకెత్తించేలా జూపల్లి వ్యాఖ్యలు!
- ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మాట వాస్తవమే
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇలా ఉంటుందని తెలియదు
- గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి జూపల్లి
- ఇప్పటికే నిరుద్యోగ భృతిపై భట్టి నాలుక మడత
- ఇప్పుడు మరో హామీకి కాంగ్రెస్ సర్కారు బై బై?

హైదరాబాద్, మార్చి 26 (నమస్తే తెలంగాణ): మరో ఎన్నికల హామీపై రేవంత్ సర్కారు చేతులెత్తేయబోతున్నదా? రైతు రుణమాఫీని అమలు చేయలేమని ప్రకటించనున్నదా? ఏరు దాటాక తెప్ప తగలేసినట్టు పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రకటన చేయనున్నదా? మంగళవారం గాంధీభవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు చేసిన వ్యాఖ్యలు అలాంటి అనుమానాలే రేకెత్తిస్తున్నాయి. రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చినమాట వాస్తవమేనని, కానీ రాష్ట్ర పరిస్థితి ఇలా ఉంటుందని తెల్వదని వ్యాఖ్యానించారు. రుణమాఫీ హామీపై మీడియా ప్రశ్నించగా 'రామాయణం అంతా విని రాముడికి సీత › 2వ పేజీలో

₹2,500 కోట్లు ఢిల్లీకి!

- రేవంత్‌రెడ్డి బిల్డర్లను బెదిరించి పైసలు వసూలు చేస్తున్నడు
- బిల్డింగులకు 3 నెలలుగా అనుమతుల్లేవ్.. డబ్బిస్తేనే పర్మిషన్లు
- మంత్రుల ఇసుక దందాలు, రైస్‌మిల్లర్లకు బ్లాక్‌మెయిలింగ్‌లు
- లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీలో చేరే తొలివ్యక్తి రేవంతే
- ప్రతిపక్షాలను అరెస్టు చేసేపనిలో ప్రధాని.. ప్రమాదంలో దేశం
- నరేంద్రమోదీని ఆపడం కేసీఆర్, కేజ్రీవాల్, మమతకే సాధ్యం
- ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేయాలి.. బాధ్యులను శిక్షించాలి
- రేవంత్‌రెడ్డికి భయపడేవారు లేరు.. వెంట్రుక కూడా పీకలేడు
- దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి నలభై సీట్లు కూడా దాటవు
- సికింద్రాబాద్ లోక్‌సభ సన్నాహక సమావేశంలో కేటీఆర్ › 2

తెలంగాణభవన్‌లో మంగళవారం జరిగిన బీఆర్ఎస్ సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో అభ్యర్థి పద్మారావుగౌడ్

- పొత్తుకు నో అన్నందుకే కవిత టార్గెట్: హరీశ్ › 3
- అవకాశవాదులకు బుద్ధి చెప్పాలి: సబిత ఇంద్రారెడ్డి
- కాంగ్రెస్ వచ్చింది.. కరువును తీసుకొచ్చింది: వేముల
- రేవంత్‌రెడ్డి ఝూటాకోర్ సీఎం: బాజిరెడ్డి గోవర్ధన్